నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
06.
nipuna
Every Wednesday Free Supplement
5 జూన్ 2024
పేజీలు 8

**బంగారు అగ్నిపర్వతం**

అంటార్కిటికాలోని ఎరెబస్ అనే అగ్నిపర్వతం రోజూ 80 గ్రాముల బంగారాన్ని విముత్తున్నట్లు నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ (నాసా) సైంటిస్టులు ఏప్రిల్ 18న వెల్లడించారు. దీని విలువ సుమారు 6 వేల డాలర్లు ఉంటుంది. కొన్ని వాయువులు, లావాతో కలిపి బంగారాన్ని వెదజల్లు తున్నట్టు పేర్కొన్నారు. 1972 నుంచి ఇప్పటివరకు ఈ అగ్నిపర్వతం నుంచి సుమారు 1518 కిలోల బంగారు రేణువులు ధూళి రూపంలో వాతావరణంలోకి చేరినట్టు వెల్లడించారు.

# మోదీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎన్ని చట్టాలను రద్దు చేసింది?

గ్రూప్-1 ప్రత్యేకం

కరెంట్ పాలిటీ

**1. ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.**
అ. 2023, డిసెంబర్ 11న ఐదుగురు న్యాయమూర్తుల సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పింది
ఆ. జమ్మూ కశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేశారు
ఇ. ఐదుగురు న్యాయమూర్తులు: డీవై చంద్రచూడ్, సంజయ్ కిషన్ కౌల్, సంజయ్ ఖన్నా, బీఆర్ గావాయి, సూర్యకాంత్
**పై వాటిలో సరైనది గుర్తించండి?**
1) అ, ఆ 2) ఆ, ఇ
3) అ, ఇ 4) అ, ఆ, ఇ
**జవాబు: 4**

**2. ఆర్టికల్ 35(ఎ) రద్దుకు సంబంధించి కింది వాక్యాల్లో సరికానిది గుర్తించండి?**
అ. 1951, మే 6న రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా దీన్ని రాజ్యాంగంలో చేర్చారు
ఆ. ఆర్టికల్ 35(ఎ) జమ్మూ కశ్మీర్ ప్రజలకు ప్రత్యేక హక్కులు కల్పిస్తుంది
ఇ. ఆర్టికల్ 35(ఎ) జమ్మూ కశ్మీర్ రాష్ట్ర అసెంబ్లీకి ఇచ్చిన ప్రత్యేక అధికరణ
ఈ. 2019 అక్టోబర్ 31 నుంచి కేంద్ర పాలిత ప్రాంతాలుగా లడఖ్, జమ్మూ కశ్మీర్ ఏర్పడ్డాయి
**జవాబు: అ**

**3. 2023లో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కింది ఏ రాష్ట్రాల్లో బీజేపీ అధికారం కైవసం చేసుకుంది?**
అ. తెలంగాణ ఆ. మధ్యప్రదేశ్
ఇ. రాజస్థాన్ ఈ. ఛత్తీస్‌గఢ్
ఉ. మిజోరం
**పై వాటిలో సరైనవి గుర్తించండి?**
1) అ, ఆ, ఇ 2) ఆ, ఇ, ఈ
3) అ, ఆ, ఉ 4) అ, ఇ, ఉ
5) అ, ఆ, ఇ, ఈ
**జవాబు: 2**

**4. కింది రాష్ట్రాలు, అసెంబ్లీ స్థానాలకు సంబంధించి సరికానిది గుర్తించండి?**
అ) ఛత్తీస్‌గఢ్- 120
ఆ) మధ్యప్రదేశ్- 230
ఇ) మిజోరం- 40
ఈ) రాజస్థాన్- 200
**జవాబు: అ**

**5. సమ్మక్క సారక్క గిరిజన యూనివర్సిటీ బిల్లు ఆమోదానికి సంబంధించి కింది స్టేట్‌మెంట్లను పరిశీలించండి.**
అ. తెలంగాణలో ములుగు జిల్లాలో ఏర్పాటు చేశారు
ఆ. ఈ బిల్లు డిసెంబర్ 13న రాజ్యసభ ఆమోదం పొందింది
ఇ. నిర్మాణం కోసం రానున్న ఏడేళ్లలో రెండు దశల్లో రూ.889 కోట్లు ఖర్చు చేశారు
**పై వాటిలో సరైనది గుర్తించండి?**
1) అ, ఆ 2) ఆ, ఇ
3) అ, ఇ 4) అ, ఆ, ఇ
**జవాబు: 4**

**6. దేశ వ్యాప్తంగా 34 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎప్పుడు నాలుగో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు?**
అ) ఫిబ్రవరి 7 ఆ) ఆగస్టు 19
ఇ) నవంబర్ 21 ఈ) డిసెంబర్ 9
**జవాబు: ఈ**

**7. సుప్రీం కోర్టులో అంబేద్కర్ విగ్రహావిష్కరణ 2023, నవంబర్ 26న జరిగింది. ఈ విగ్రహాన్ని ఆవిష్కరించినది ఎవరు?**
అ) ప్రధాని నరేంద్ర మోదీ
ఆ) రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
ఇ) మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు
ఈ) రాజ్‌నాథ్ సింగ్
**జవాబు: ఆ**

**8. రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన చారిత్రాత్మక కేశవానంద భారతి కేసు తెలుగు భాషతో సహా ఎన్ని భాషల్లో అందుబాటులోకి తీసుకువచ్చారు?**
అ) 8 ఆ) 9 ఇ) 10 ఈ) 12
**జవాబు: ఇ**

**9. కింది ఏ ఆర్టికల్ ప్రకారం కేంద్ర ఎన్నికల సంఘంలో EC, CEC నియామకాలు చేపడుతున్నారు?**
అ) 321(1) ఆ) 323(2)
ఇ) 342(1) ఈ) 324(2)
**జవాబు: ఈ**

**10. కేంద్ర ఎన్నికల కమిషన్ నియామక బిల్లు- 2023కి సంబంధించి కింది స్టేట్‌మెంట్లను పరిశీలించండి.**
అ. 2023 సెప్టెంబర్ 1న రాష్ట్రపతి ఆమోదం పొందింది
ఆ. డిసెంబర్ 12న రాజ్యసభ ఆమోదం, డిసెంబర్ 21న లోక్‌సభ ఆమోదం పొందింది
ఇ. ఈ బిల్లు ప్రకారం ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామకం రెండు కమిటీల ద్వారా జరుగుతుంది
**పై వాటిలో సరైన స్టేట్‌మెంట్లను గుర్తించండి?**
1) అ, ఆ 2) ఆ, ఇ
3) అ, ఇ 4) అ, ఆ, ఇ
**జవాబు: 2**

**11. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**
అ) మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి- మోహన్ యాదవ్
ఆ) మిజోరం ముఖ్యమంత్రి- లాల్ విహామ
ఇ) రాజస్థాన్ ముఖ్యమంత్రి- భజన్ లాల్ శర్మ
ఈ) తెలంగాణ ముఖ్యమంత్రి- రేవంత్ రెడ్డి
**జవాబు: ఆ**

**12. జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లు ప్రకారం శాసనసభ నియోజకవర్గాల సంఖ్యను 83 నుంచి ఎంతకు పెంచారు?**
అ) 90 ఆ) 91 ఇ) 92 ఈ) 93
**జవాబు: అ**

**13. టెలీ కమ్యూనికేషన్ బిల్-2023 కు సంబంధించి కింది వాక్యాలను పరిశీలించండి?**
అ. అత్యవసర పరిస్థితుల్లో టెలికాం సేవలను తాత్కాలికంగా నియంత్రణలోకి తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి అధికారం కల్పించే కీలకమైన టెలీ కమ్యూనికేషన్ బిల్లు 2023 ను రాష్ట్రపతి డిసెంబర్ 24న ఆమోదించారు
ఆ. లోక్‌సభలో డిసెంబర్ 24న ఆమోదం పొందింది
ఇ. డిసెంబర్ 21న రాజ్యసభ ఆమోదముద్ర వేసింది
**పై వాటిలో సరైనవి గుర్తించండి?**
1) అ, ఆ 2) ఆ, ఇ
3) అ, ఇ 4) అ, ఆ, ఇ
**జవాబు: 4**

**14. సుప్రీం కోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎవరు నియమితులయ్యారు?**




అ) వినయ్ మాధవ్
ఆ) సంజయ్ ఖన్నా
ఇ) గవాయ్ ఈ) వీఎస్ గుప్తా
**జవాబు: ఇ**

**15. సుప్రీం కోర్టు 75వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. వజ్రోత్సవాలకు సంబంధించిన కింది వాక్యాలను పరిశీలించండి?**
అ. 1950, జనవరి 28న సుప్రీం కోర్టు ప్రారంభమైంది
ఆ. 2024, జనవరి 28న ప్రధాని మోదీ న్యాయస్థాన వజ్రోత్సవాలను ప్రారంభించారు
ఇ. 75 ఏళ్ల సుప్రీం కోర్టు చరిత్రలో ఇప్పటివరకు 48 మంది ప్రధాన న్యాయమూర్తులు పని చేశారు
ఈ. 49వ ప్రధాన న్యాయమూర్తిగా డీవై చంద్రచూడ్ నియమితులయ్యారు
**పై వాటిలో సరికాని స్టేట్‌మెంట్లను గుర్తించండి?**
1) అ, ఆ 2) ఆ, ఇ
3) ఇ, ఈ 4) ఆ, ఈ
**జవాబు: 3**

**16. భారతదేశ చరిత్రలో అత్యధిక సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసింది ఎవరు?**
అ) వీరభద్ర సింగ్ (హిమాచల్ ప్రదేశ్)
ఆ) గేగాంగ్ (అరుణాచల్ ప్రదేశ్)
ఇ) నితీష్ కుమార్ (బీహార్)
ఈ) నవీన్ పట్నాయక్ (ఒడిశా)
**జవాబు: ఇ**

**17. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంపై కమిటీకి సంబంధించి కింది స్టేట్‌మెంట్లను పరిశీలించండి?**
అ. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఏర్పాటు చేశారు
ఆ. మహారాష్ట్ర స్పీకర్ రాహుల్ నర్వేకర్ నేతృత్వం వహించారు
ఇ. 12వ షెడ్యూల్‌లో చేర్చారు
**పై వాటిలో సరైనది గుర్తించండి?**
1) అ, ఆ, ఇ 2) అ, ఆ
3) ఆ, ఇ 4) అ, ఇ
**జవాబు: 2**

**18. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై కమిటీని కేంద్రం ఎప్పుడు ఏర్పాటు చేసింది?**
అ) 2020, జనవరి 19
ఆ) 2019, డిసెంబర్ 31
ఇ) 2024, జనవరి 19
ఈ) 2021, ఆగస్టు 19
**జవాబు: ఇ**

**19. నేషనల్ ఓటర్స్ డే ను ఎప్పుడు జరుపుకొంటారు?**
అ) మార్చి 20 ఆ) మే 23
ఇ) జనవరి 25 ఈ) సెప్టెంబర్ 19
**జవాబు: ఇ**

**20. ఒక రాష్ట్రాన్ని అంతర్గత సమస్యల నుంచి రక్షించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అని కింది ఏ అధికరణం తెలుపుతుంది?**
అ) 245 ఆ) 335
ఇ) 355 ఈ) 360
**జవాబు: ఇ**

**21. దేశంలో మొదటి కుల గణన చేసిన రాష్ట్రం ఏది?**
అ) రాజస్థాన్ ఆ) బీహార్
ఇ) ఒడిశా ఈ) ఆంధ్రప్రదేశ్
**జవాబు: ఆ**

**22. సుప్రీం కోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్‌పర్సన్ నియామకానికి సంబంధించి కింది వాక్యాలను పరిశీలించండి?**
అ. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ- 1987 ప్రకారం ఏర్పాటు చేశారు
ఆ. సుప్రీం కోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్‌పర్సన్ గా గవాయ్ నియమితులయ్యారు
ఇ. NALSA చీఫ్‌గా సంజయ్ ఖన్నా నియమితులయ్యారు
**పై వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి?**
1) అ, ఆ 2) ఆ, ఇ
3) అ, ఇ 4) అ, ఆ, ఇ
**జవాబు: 4**

**23. కేంద్ర ఎన్నికల సంఘంలో EC, CEC గా జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ కింది ఏ అధికరణం ప్రకారం నియమితులయ్యారు?**
అ) 324(1) ఆ) 156(2)
ఇ) 257(2) ఈ) 324(2)
**జవాబు: ఈ**


**24. కింది స్టేట్‌మెంట్లను పరిశీలించండి.**
అ. 2014 నుంచి ఇప్పటి వరకు 1486 చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసింది
ఆ. 2023, డిసెంబర్ 13న రాజ్యసభ ఆమోదంతో 76 చట్టాల రద్దుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది
**పై వాటిలో సరైనది గుర్తించండి?**
1) అ 2) అ, ఆ
3) ఆ 4) ఏదీకాదు
**జవాబు: 2**

**25. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ పార్టీ ఏ రాష్ట్రానికి చెందినది?**
అ) అరుణాచల్‌ప్రదేశ్ ఆ) జార్ఖండ్
ఇ) మిజోరం ఈ) నాగాలాండ్
**జవాబు: ఇ**

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



## Scholarships



| | |
|---|---|
| **Name:** | **HOPE Engineering Scholarship by Schaeffler India** |
| **Description:** | Schaeffler India invites applications from first-year engineering female students (preference will be given to students with physical disabilities) to provide them with financial support for their engineering studies. |
| **Eligibility:** | The scholarship is open to female students and preference will be given to students with physical disabilities. The applicants must have scored more than 60% marks in Class 12 (science) in the academic year 2023-24. They must be enrolled in the first year of an engineering program at any recognized college in India. The annual family income of the applicants should be less than INR 5 lakh. |
| **Prizes & Rewards:** | Scholarship of INR 50,000 |
| **Last Date to Apply:** | 30-07-2024 |
| **Application mode:** | Online applications only |
| **Short Url:** | www.b4s.in/namasthe/SIHE15 |